AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: sp.tg@ssssoindia.org

**Cir.No.11/2026/SP/TS** **Date: 19-06-2026**

# మూలాధారాల వైపు పునరాగమనం

## (Back to Basics)

జిల్లా అధ్యక్షులకు మరియు కార్యనిర్వాహక అధ్యక్షులకు,

ఆత్మీయ సాయిరాం!

భగవాన్ శ్రీ సత్యసాయిబాబావారి దివ్య సంకల్పంతో ఆవిర్భవించిన "శ్రీ సత్యసాయి సేవా సంస్థలు" యావత్ మానవాళిని దైవోన్ముఖులుగా తీర్చిదిద్దుతూ, సత్ప్రవరులుగా పరివర్తింప జేసి, మానవ జీవిత లక్ష్య సాధనకు భగవానుడు విశ్వమానవాళికి ప్రేమతో అనుగ్రహించిన అపురూపమైన ఆధ్యాత్మిక వేదిక.

ఆధ్యాత్మిక పథములో కర్మ, భక్తి, జ్ఞానమార్గముల సమ్మిళిత సాధనా దీపికగా వెలుగొందుతూ, ఐక్యత, ప్రేమ (Unity & Purity) అనే శాశ్వత విలువలతో వ్యక్తి నిర్మాణమునకు, సమాజోద్ధరణకు తద్వారా విశ్వమానవ శ్రేయస్సుకు నిరంతరము తోడ్పడుతూ ఒక మహోన్నత ఆధ్యాత్మిక సంస్థగా విరాజిల్లుతోంది.

సంస్థలో నున్న ప్రస్తుత పదాధికారులు మరియు క్రియాశీలక సభ్యులెల్లరు, ఈ దివ్య ఆధ్యాత్మిక సేవా సంస్థ సంబంధించి ప్రధాన మౌలిక అంశములు, విధి విధానాలు, అంతః సూత్రములు, సంస్థ పవిత్ర లక్ష్య స్ఫూర్తి గురించి క్షుణ్ణమైన అవగాహన, సమగ్రమైన పరిజ్ఞానం తప్పక కలిగియుండవలెను.

ప్రస్తుత "Back to Basics" కార్యకర్యక్రమములో భాగంగా, ఈ క్రింది సంస్థాగత అంశాల ప్రాముఖ్యతను మరియు వాటి ఆచరణ విధానాలను స్వామివారి దివ్య ప్రబోధాల వెలుగులో సభ్యులెల్లరకు మరొక్కమారు విస్తృతంగా పరిచయం చేసి, సమగ్రమైన అవగాహన కల్పించవలసిన ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకొని, ప్రతి జిల్లా / ఉమ్మడి జిల్లాలో ఒక రోజు (ఉ:9.30 నుండి సా: 5.30 వరకు) అవగాహన శిబిరాలను నిర్వహించుటకు సంకల్పించడమైనది.

## అంశములు :

- శ్రీ సత్యసాయి సేవా సంస్థ – స్వరూప, స్వభావములు
- సంస్థ శాశ్వత లక్ష్యములు
- సంస్థ నియమ నిబంధనలు
- సేవా లక్ష్యములు – అంతర్ విశిష్టత
- సంస్థ మూడు విభాగములు – విశిష్టత – సమగ్ర అవగాహన
- సంస్థ నిర్మాణము – కార్యవర్గ సభ్యుల విధులు, బాధ్యతలు
- సాధారణ పరిపాలన – సమన్వయము
- భగవాన్ బాబావారి దివ్యబోధలు – అవగహన – పరిజ్ఞానం
- ప్రశాంతి నిలయ ప్రాంగణ పరిసరాలు – పరిరక్షణ – సేవలు – పూర్తి అవగాహన – పరిజ్ఞానం
- సంస్థల 11వ ప్రపంచ సదస్సు – సిఫారసులు – అవగాహన – ఆచరణ ప్రక్రియలు

"జూలై - 2026" నుండి ఏర్పాటు చేయబడనున్న ఈ అవగాహన శిబిరములకు జిల్లాస్థాయి పూర్తి కార్యవర్గ సభ్యులతో పాటు, ప్రతి సమితి మరియు వాటి అనుబంధ భజన మండళ్ల నుండి క్రింది సభ్యులు తప్పనిసరిగా పాల్గొనవలెను.

**సమితి :**

- ★ కన్వీనర్
- ★ మూడు విభాగముల సమన్వయకర్తలు (ఆధ్యాత్మిక, విద్యా, సేవ)
- ★ యువ సమన్వయకర్తలు
- ★ ఇతర ఇంఛార్జులు
- ★ క్రియాశీల సభ్యులు: 3 పురుషులు మరియు 3 మహిళలు

**అనుబంధ భజన మండలి :**

- ★ కన్వీనర్
- ★ క్రియాశీల సభ్యులు: 3 పురుషులు మరియు 3 మహిళలు

ఈ శిబిరము యొక్క లక్ష్యాలను సఫలీకృతం చేయుటకు సంబంధిత వారందరూ విధిగా హాజరై భగవానుని దివ్య కృపకు పాత్రులు కావలసినదిగా కోరడమైనది. రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా అధ్యక్షులతో సంప్రదించెదరు. కావున జిల్లా అధ్యక్షులు శిబిరం ఏర్పాటుకు తగు చర్యలు తీసుకొని, సంబంధిత బాధ్యులతో సమన్వయం చేసుకొని, శిబిరం ఫలప్రదంగా నిర్వహించబడునట్లు శ్రద్ధ వహించగలరు.

ప్రేమతో,

సదా సాయి సేవలో,

P. Venkat Rao

పి.వెంకట్రావు